

మరాఠీ ఉపాధ్యాయుల సన్మానం

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 27 (ఆంధ్రజ్యోతి) : మరాఠి భాష అస్తిత్వాన్ని కాపాడేల కార్యక్రమాలను నిర్వహించడం సంతోషకరమైన విషయమని మరాఠి భాషిక్ జన కల్యాణ్ జిల్లా కార్యదర్శి అనిల్ సావే అన్నారు. ఆదివారం ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మరాఠి మీడియం ఉపాధ్యాయులను మరాఠి భాషిక్ జన కల్యాణ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి సేవలను కొనియాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా డీఎస్సీలో 21 మంది మరాఠి ఉపాధ్యాయులకు అవకాశం కల్పించడంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



లక్కారంలో దండారీ చేస్తున్న గుస్సాడీలు

కోలాహలంగా దండారీ సంబరాలు

• ఉమ్మడి జిల్లాలో వెయ్యి బృందాలు

5 లో



మాన్కాపూర్ గ్రామం నుంచి మండల కేంద్రానికి సైకిల్ మోటారుపై వస్తున్న గ్రామస్థులు

అభివృద్ధికి ఆమడదూరంలో..

• దశాబ్దాలుగా తీరని రహదా కష్టాలు

5 లో




మాన్కాపూర్ గ్రామం నుంచి మండల కేంద్రానికి సైకిల్ మోటారుపై వస్తున్న గ్రామస్థులు

కలగా మిగిలిన జైనాథ్ మినీ స్టేడియం

• శిలాఫలకానికే పరిమితమైన పనులు

5 లో



• ఉట్నూర్ పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్ల పనులు

• మన ఊరు మన బడి నిధులకు గ్రహణం
• నేటికీ పూర్తికాని పాఠశాల అభివృద్ధి పనులు
• నిధులు రాక నిరసిస్తున్న కాంట్రాక్టర్లు

ఆశయం ఘనం ఆచరణ శూన్యం!



• అసంపూర్తిగా ఉన్న ఉట్నూర్ జడ్పీఎస్ఎస్ భవనం పనులు

ఉట్నూర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) ఆశయం ఘనం.. ఆచరణ శూన్యం.. అన్నట్లు మన ఊరు మనబడి పనులున్నాయి. గత ప్రభుత్వం గొప్ప ఆశయంతో ప్రైవేట్ పాఠశాలల కంటే సర్కారు బడులు బాగుండాలని, పాఠశాలు బాగుంటేనే విద్యార్థులను ఆకట్టుకోవచ్చని భావించి ఏర్పాటుచేసిన మన ఊరు మనబడి కార్యక్రమానికి నాటి నుంచి నేటివరకు నిధుల గ్రహణం వెంటాడుతోంది. 8 మార్చి 2021 నుంచి అప్పటి ప్రభుత్వం ప్రారంభించిన కేసీఆర్ మన ఊరు మన బడి పాఠశాలల నిర్మాణ పనులను నేటికీ పూర్తి కాలేదు.

పూర్తికాని మన ఊరు - మనబడి పనులు

జిల్లాలోని 18 మండలాల్లో మన ఊరు - మన బడి పథకం ద్వారా పాఠశాల మరమ్మతులు నూతన భవనాలు ఎలక్ట్రిక్ పనులు మరుగుదొడ్ల పనులు ప్రహరీ, అదనపు తరగతి గదులు నిర్మించడానికి అప్పటి ప్రభుత్వం 100కోట్లు మంజూరు చేసింది. ఈ పథకం కింద 237 పాఠశాలల పనులు చేయాలని జిల్లా అధికారులు భావించారు. ఈ మేరకు హుటాహుటిన అప్పటి ప్రజాప్రతినిధులు పనులు ప్రారంభించి పనులను పురమాయించడంతోపాటు కొన్ని అధికార పార్టీకి చెందిన కార్యకర్తలకు అప్పగించారు. పనులు తీసుకున్న కార్యకర్తలు కమిషన్ పద్ధతిపై కాంట్రాక్టర్లకు అమ్ముకున్నారు. ఉట్నూర్ మండలంలో 23 పనుల కోసం రూ.5.83కోట్లు మంజూరు కాగా, ఉట్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హస్నాపూర్, కుమ్మరితండా, షాంపూర్, సాలెవాడకే, లక్కారం, పెరికగూడ, ఉమ్రి, అందోలి, తాండ్రబాబాపూర్, పాత ఊట్నూర్, దంతన్‌పల్లి, గంగన్నపేటలలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక ఉన్న పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించడానికి పూనుకున్నారు. రూ.3.30కోట్ల మేర పనులు పూర్తి అయిన కాంట్రాక్టర్లకు బిల్లులు రాలేదని వారు వాపోతున్నారు. ఇంద్రవెల్లి మండలం హీరాపూర్, ఇంద్రవెల్లి, గౌరపూర్, ఏమాయికుంటా, దేవాపూర్, మామిడిగూడ, హర్కాపూర్ జె, మర్కగూడ, సమ్మక్క, హర్కాపూర్‌ఏ, ధనోరాకె, ధనోరబి, ముత్తనూరు, సత్వజిగూడ, నందునాయక్‌తండాలలో పాఠశాల నిర్మాణం కోసం రూ.3.91కోట్లు మంజూరు కాగా, కోటి వరకు పనులు పూర్తిఅయినట్లు తెలుస్తోంది. గాదిగూడ, నార్నూర్, సిరికొండ, ఇచ్చోడ, బజార్‌హత్నూర్, బోథ్, నేరడిగొండ, గుడిహత్నూర్, ఆదిలాబాద్, బేల, జైనథ్, తలమడుగు, తాంసి, భీంపూర్ మండలాలను కలుపుకొని రూ.100 కోట్లతో 237 పాఠశాలల భవనాలు ప్రభుత్వం మంజూరు చేయగా, 150 పాఠశాల భవనాలు మాత్రమే పూర్తి అయినట్లు తెలుస్తోంది. ఉట్నూర్ మండంలోని లక్కారం, అందోలి, దంతంపల్లిలలో పాఠశాలల భవనాలు పూర్తి కాగా, ఇంకా మరికొన్ని నిర్మాణ దశలోనే ఉన్నాయి.ఉట్నూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 600కు పైగా బాలబాలికలు చదువుకుంటున్నారు. నాలుగేళ్ల క్రితం పనులు ప్రారంభించిన మన ఊరు మనబడి పాఠశాల పనులు అర్ధాంతరంగానే ఉన్నాయి. పాఠశాలకు

మిగతా 6వ పేజీలో..



చేసిన పనులకు బిల్లులు రాలేదు..

• కోల సత్తన్న, కాంట్రాక్టర్



ఉట్నూర్ మండలంలోని లక్కారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మన ఊరు - మనబడి కార్యక్రమం ద్వారా పనులు చేసి రెండేళ్లు కావస్తున్నా నేటికీ బిల్లులు రాలేదు. అప్పులు చేసి పనులు పూర్తిచేసినా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదు.

నిధులు విడుదలైతేనే పనుల పూర్తి

• పవర్ రమేష్, డీఈఈ పీఆర్ ఉట్నూర్



18 నెలలుగా మనఊరు మనబడి కార్యక్రమానికి ప్రభుత్వం నిధులు విడుదల కాలేదు. ఉట్నూర్ మండలానికి రూ.5.86కోట్లు మంజూరు ఉండగా కేవలం రూ.3.56కోట్లు మాత్రమే వచ్చాయి. 70శాతం పనులు పూర్తికావస్తున్నాయి. నిధులు రాగానే పూర్తి చేస్తాం.

పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్



జెండా ఊపి 2కే రన్ పరుగును ప్రారంభిస్తున్న సీఐ

బజార్‌హత్నూర్, అక్టోబర్ 27 : పోలీసుల ఆధ్వర్యంలో రెండు కిలోమీటర్ల రన్నింగ్‌ను సీఐ బానోతు రమేష్ ఉదయం ప్రారంభించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలో టూకేరన్‌ను ప్రాంభించామని ఆయన తెలిపారు. ఇందులో యువకులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం పూట వ్యాయామం చేయడం వలన ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై అప్పారావు, పోలీసులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దండారీ సంబురాలు



వాయిపేట్ గ్రామంలో గుస్సాడీ పరికరాలకు పూజలు చేస్తున్న ఆదివాసీలు

సిరికొండ, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): గిరిజనులంతా కలిసి దండిగా జరుపుకునే దండారీ పండుగ మండలంలో అంగరంగ వైభవంగా కొనసాగుతుంది. కొన్ని గ్రామాల్లో ఇప్పటికే దండారీ ఉత్సవాలు మొదలు కాగా..మండలంలో పూర్తి స్థాయిలో అన్ని గ్రామాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ దండారీ వేడుకల్లో గుస్సాడి వేషాధారణ, రేలారే రేలా ఆటపాటలు, ఆదివాసీ మహిళల ప్రత్యేక పూజలతో ఆదివాసీ గూడాలన్ని గుస్సాడీ నాట్యాలతో మరింత శోభాయమానంగా కనిపిస్తున్నాయి. గోండు గూడాలన్ని దండారీలతో మారుమోగుతు న్నాయి. శనివారం నారాయణ్‌పూర్ నుంచి గుస్సాడీలు రిమ్మ గ్రామానికి రాగా...రాత్రాంతా గుస్సాడా నృత్యాలతో అలరించారు. ఆదివారం వాయిపేట్ గ్రామంలో బోగీ వేడుకలు నిర్వహించి ఆదివాసీ పెద్దలు ప్రత్యేక పూజలు చేసి దండారీ వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పెందూర్ గంగాధర్, మడావి గంగారాం, అనిల్ కుమార్, గ్రామ పటేల్‌లు, దేవరిలు, మహాజన్‌లు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

ఆదివాసీ గిరిజనుల సంస్కృతిని భావితరాలకు అందించాలి...

ఇంద్రవెల్లి: ఆదివాసీ గిరిజనుల సాంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్ప వని వాటిని భావితరాలకు పదిలంగా అందించాలని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు ఆత్రం సుగుణ అన్నారు. ఆదివారం మంలంలోని హీరాపూర్ గ్రామాన్ని సందర్శించి గ్రామంలో జరుగుతున్న గుస్సాడీ దండారీ ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. అనాధిగా, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ వసున్నారని ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు సైతం అందించే దిశగా రాయి సెంటర్ల ప్రతినిధులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఆత్రం భుజంగరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



రిమ్మ గ్రామంలో నృత్యం చేస్తున్న గుస్సాడీలు

ఘనంగా భీమ్, సూరుల వర్ధంతి



నివాళులర్పిస్తున్న సుగుణక్క, ఆత్రంభుజంగ్‌రావులు

ఉట్నూర్, అక్టోబరు27 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దొంగచింతలో అమరవీరులు కొమురం భీమ్, కోలం వీరరత్న కుంరం సూరు వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. దొంగచింతల్లో ఆదివారం ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పారమెంట్ ఇన్‌చార్జీ ఆత్రంసుగుణ, మానవహక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్రం భుజంగరావులు గ్రామ పోలిమేరకు రాగానే గిరిజనులు ఆఖండ స్వాగతం పలికారు. గ్రామంలో ఏర్పాటు చేసిన భీమ్ విగ్రహానికి, సూరు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనుల హక్కుల రక్షణ కోసం ఇరువురు అమరవీరులు నిజాం సైన్యంపై తిరుగుబాటు చేశారని అన్నారు. ఆదివాసీల హక్కు ల రక్షణ కోసం ప్రభుత్వం కృషి చేస్తు న్నందున ప్రభుత్వ పథకాలను సద్విని యోగం చేసుకుని గిరిజనులు అభి వృద్ధి చెందాలని కోరారు. కార్య క్రమంలో పటేల్‌భీమ్‌రావు, తిత్రే గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి



బోథ్ మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్న ఉద్యమకారులు

బోథ్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిన వారి సమస్యలను పరిష్కరించాలని ఆదిలాబాద్ జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు రావుల శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు బోథ్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ప్రాధాన్యతనిస్తూ వారి సమస్యలకు ముందుంటామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలు కాలం గడుస్తున్నా ఇంత వరకు ఉద్యమకారు లకు ఇచ్చిన మాట నెరవేర్చలేదన్నారు. 250 గజాల ఇండ్ల స్థలాలతో పాటు ఉచిత బస్సు సౌకర్యం, హెల్త్ కార్డులు గుర్తింపు కార్డులు ఇస్తమని హామీ ఇచ్చి మర్చిపోయారన్నారు. ఉద్యమకారుల కుటుంబాలకు ఇంటికి ఉద్యోగం ఇచ్చి అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ఉద్యమకారులు సురేష్ వైద్య, అప్పల శ్రీనివాస్‌రెడ్డి, సంగు స్వామి, బ్రహ్మానందం, తక్కల శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.గంగయ్య ఆనంద్, సమీర్, సత్యనారాయణదాస్, తిరుమలసంతోష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు

నేరడగొండ, అక్టోబర్ 27 (ఆంధ్రజ్యోతి) : నేరడిగొండ తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్‌ను ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాథోడ్‌కమల్‌సింగ్, ఉపాధ్యక్షులుగా దావుల భోజన్న, ఏలేటి మహేంద ర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆడెపురమేష్, కార్యదర్శులుగా జాదవ్‌కపిల్‌దేవ్, చంద్రశేఖర్‌యాదవ్, సంయుక్త కార్యదర్శులుగా మోహన్‌రెడ్డి, గాదేరవీం దర్, ఎం.ఎ.రహీం, కోశాధికారి డా.జహీర్, కార్యవర్గ సభ్యులుగా ఎస్‌కే. సలీమ్, పర్సుసింగ్, రాజేశ్వర్, బత్తుల రాజ సలహాదారులుగా సరసాని మహేందర్‌రెడ్డి, దాసరి గంగన్న, పోన్నంగంగారెడ్డి, మల్కురి రాములు, ఆడెపు హన్మయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తమను మాత్రం ప్రభుత్వాలు గుర్తించడం లేదన్నారు. తన పై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు తెలంగాణ ఉద్యమంకారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని రాథోడ్‌కమల్‌సింగ్ అన్నారు.

సీఎంఈ సమావేశానికి రిమ్స్ ఆర్థోపెడిక్ వైద్యులు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 27 (ఆంధ్రజ్యోతి) : కామారెడ్డి వైద్య కళాశాలలో ఆదివారం నిర్వహించిన కంటిన్యూస్‌మెడికల్ ఎడ్యుకేషన్ సమావేశానికి రిమ్స్ డైరెక్టర్, ఆర్థోపెడిక్ విభాగం హెచ్‌ఓడీ డాక్టర్ రాథోడ్ జైసింగ్ ఆధ్వర్యంలో పలువురు ఆర్థోపెడిక్ నిపుణులు హాజరయ్యారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సర్జరీలు చేయడానికి సులభమైన మార్గాలపై సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్లు ఈ సదస్సులో అవగాహన, శిక్షణను అందించారు. సమావేశంలో ఆర్థోపెడిక్ వైద్యులు తిప్పే స్వామి, అనిల్ చిద్రాల, రాహుల్ పుష్కర్, ఫరాజ్, షరా రావ్, రిమ్స్ ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేయండి

• ఖానాపూర్ ఎమ్మెల్యే



హైదరాబాద్ ప్రజాభవన్‌లో కంపెనీల ప్రతినిధుల సమావేశంలో ఎమ్మెల్యే

ఉట్నూర్, అక్టోబరు27 (ఆంధ్రజ్యోతి) : వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాను ముఖ్యంగా ఖానాపూర్ నియోజక వర్గంలోని ఇంద్రవెల్లి, ఉట్నూర్ మండలాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజు పటేల్ తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శిశు సంక్షేమ శాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధనసరి సీతక్కను కోరారు. ఆదివారం హైదరాబాద్‌లోని ప్రజా భవనంలో మంత్రి సీతక్క ఆధ్వర్యంలో వివిధ కంపెనీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సీఎస్ఆర్ నిధులతో వెనుకబడిన ఆదిలాబాద్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరచాలని జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్కను ఎమ్మెల్యే కోరారు. ఖానాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రైవేట్ రంగ సంస్థలు ప్రభుత్వంతో కలిసి అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలను గుర్తించి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఖానాపూర్ నియోజక వర్గంలోని ఇంద్రవెల్లి, ఉట్నూర్ మండలాల్లో ఉన్న యువతి - యువకులకు ఉపాధిని కల్పించాలన్నారు. కార్యక్రమంలో సెర్ప్ సీఈవో దివ్యదేవరాజన్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ములుగు కలెక్టర్ దివాకర్ టీఎస్, వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ



నర్సాపూర్ బీ ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేస్తున్న ఇన్‌చార్జీ డీడీ

ఉట్నూర్, అక్టోబరు27: ఉట్నూర్ మండలంలోని నర్సాపూర్ బీలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను గిరిజన సంక్షేమ శాఖ ఇన్‌చార్జీ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ వసంతరావు శనివారంరాత్రి అకస్మీకంగా తనిఖీ చేశారు. ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలకు చెందిన గిరిజన విద్యార్థిని అనారోగ్యంతో మృతి చెందడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇన్‌చార్జీ డీడీ వసంతరావు పాఠశాలను సందర్శించి ఇన్‌చార్జీ హెచ్‌ఎం రాథోడ్‌ప్రకాష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్టడీ అవర్స్ పనితీరు పరిశీలించారు. డ్యూటీ టీచర్స్ ప్రతి ఒక్కరు విధుల్లో ఉండాలని ఆదేశించారు. డీడీ సంరక్షణ సమయంలో ఇంగ్లీష్ టీచర్ రాజేశ్, ఏఎన్ఎం సోని పాఠశాలలో ఉన్నారు. మొత్తం పిల్లల సంఖ్య252 ఉండగా పాఠశాలలో కేవలం 130 మాత్రమే ఉండడంతో విద్యార్థుల హాజరు శాతం పెంచేలా ప్రయత్నించాలని సూచించారు. బాలికలు ఎలాంటి వ్యాధులకు గురికాకుండా పాఠశాల ఆవరణలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని ఆదేశించారు. స్టోర్‌రూమ్ తనిఖీ చేసి వంట గదులను పరిశీలించారు. బాలికలకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు.బాలికలకు వేడి చేసి చలార్చిన నీరు అందించాలని, ఎవరైనా ఎలాంటి జబ్బులకు గురైన వెంటనే ఆసుపత్రులకు తరలించి వైద్యం అందించాల న్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతరు చేసి వారి పై చర్యలు ఉంటాయన్నారు. ఏఎన్ఎం అన్ని వేళలా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలన్నారు.

దండారీ ఉత్సవాలు అభినందనీయం



మంగల్‌మోట గ్రామంలో దండారిలతో ఆడే గజేందర్

నేరడిగొండ, అక్టోబరు27 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని (మంగల్ మోటా) గ్రామంలో ఆదివారం దండారి ఉత్సవాల్లో భాగంగా (మాదాపూర్) గ్రామానికి చెందిన దండారి మంగల్‌మోట గ్రామానికి రావడంతో రెండు గ్రామాలకు సంబంధించిన గుసాడినృత్యాలు ఆకట్టుకున్నాయి. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ఆడే గజేందర్‌కు గ్రామస్థులు ఘనంగా డప్పు వాయిద్యాలతో గుసాడి నృత్యాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో సన్మానం చేశారు. గ్రామంలోని సమస్యలను విన్నవించారు. ఆ సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆడే వసంతరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటిరాజశేఖర్‌రెడ్డి, తొడసం శంకర్‌సాంబన్న, తులసీరామ్, సోనేరావ్, నాందేవ్, గ్రామపటేల్‌లు దేవారి మహాజన్, పూజారి ఉన్నారు.

వెడ్మరాముకు ఘన నివాళి



ఇచ్చోడలో వెడ్మ రాముకు నివాళులు అర్పిస్తున్న ఆదివాసీ నాయకులు

ఇచ్చోడ, అక్టోబరు, 27 (ఆంధ్రజ్యోతి): ఇచ్చోడ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన వెడ్మరాము వర్ధంతిని ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. వెడ్మ రాము చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలన కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు వెడ్మ మారుతి, వెడ్మ రాములు, వెడ్మ విజయ్‌ప్రకాష్, వెడ్మ జైతు, చహకటి రవి, శేఖర్, ఆత్రం మహేందర్, మాడవి భీంరావ్,తులసీరాం, కొడప విక్రమ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఆదిలాబాద్‌అర్బన్, అక్టోబరు27 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్‌రూరల్ మండలం చాందా (టీ) గ్రామాన్ని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ కార్యకర్త పెర్కఅశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ పెద్దదిక్కును కోల్పోవడంతో కుటుంబసభ్యులను ధైర్యం చెప్పారు. తనవంతుగా కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మాసంతోష్, పోరెడ్డి, కిషన్, ఎంఎ షకీల్, ఆదిలాబాద్‌రూరల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అల్చెట్టి నాగన్న, నాయకులు సింగిరెడ్డిరామ్‌రెడ్డి, బండి దేవిదాస్‌చారి, ఎల్మారామ్‌రెడ్డి, సయ్యద్‌షాహిద్‌ఆలీ, గ్రామస్థులు మాజీ సర్పంచ్ బొజ్జఅడెల్లు, మాజీ ఉప సర్పంచ్ లంక సుదర్శన్, కారే పొచ్చిరామ్, డాక్టర్ మారుతి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండలో బీజేపీ సభ్యత్వ నమోదు

నేరడిగొండ, అక్టోబరు27 (ఆంధ్రజ్యోతి) : యావత్ ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మడి భీంరెడ్డి అన్నారు. ఆదివారం నేరడిగొండ మండలంలోని 296వ పోలింగ్ బూత్ పరిధిలోని గుత్పాల గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూడడానికి కారణం నరేంద్రమోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న సాహసోపేత నిర్ణయాలని అన్నారు. దేశాన్ని 2047 వరకు అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడం కోసం మోదీ నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి బీజేపీని ఆదరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సాబ్లె సంతోష్‌సింగ్ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజశేఖర్‌పటేల్, దళితమోర్చ మండల అధ్యక్షుడు లింగంపల్లి సురేష్, జుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నేరడిగొండ, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన ఏలేటి జీవన్‌రెడ్డి కుమారుడుఏలేటి మనోజ్‌రెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వీరితో పాటు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులున్నారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తలమడుగు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): పేద ప్రజల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయమని మాజీ జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఉమ్మడం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్యం భీమా, రైతులకు రుణమాఫీ అందించడం జరిగిందన్నారు. అదే విధంగా మహిళలను లక్ష అధికారులను లక్షాధికారులను చేసేందుకు వారికి కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. అనతరం ఉమ్మడం గ్రామానికి చెందిన యువకుడు సంజీవ్ కిరాణా జనరల్ స్టోర్ దుకాణంను ప్రారంభించిన మాజీ జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ, రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ వెంకన్నయాదవ్, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, రామచందర్ పోతయ్య, రఫీక్, సురేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

విఠలేశ్వర ఆలయంలో చోరీ

కుభీర్, అక్టోబరు 27 : మండల కేంద్రం కుభీర్‌లోని విఠలేశ్వర ఆలయంలో ఆదివారం వేకువజామున చోరీ జరిగినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు. ఆలయంలో ఉదయం 5.30గంటలకు కాకడహారతికి వచ్చి భక్తులు ఆలయంలో హుండీ ధ్వంసం అయి ఉండడం గమనించారు. దీంతో వారు ఆలయ కమిటీ నాయకులకు విషయం తెలియజేశారు. కమిటీ నాయకులు ఆలయ పరిసరాలలో పరిశీలించి, రాత్రి ఆలయంలో పడుకున్న వారిని పరిశీలించి విచారించగా ఒక వ్యక్తి ఊరేగింపు రథంలో పడుకున్నాడని తెలపడంతో అతని వద్దకు వెళ్లిచూడగా అతని జేబులో చిల్లర బదులు చూసి మందలించడంతో చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. రూ.4700ల హుండీ పైసలున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆలయ కమిటీ నాయకులు ఇచ్చిన ఫిర్యాదుతో చోరీకి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.

నాగాపూర్ బస్‌షెల్టర్‌ను ప్రారంభించిన ఎంపీ నగేష్

ఉట్నూర్,అక్టోబరు27(ఆంధ్రజ్యోతి) : మండలంలోని నాగాపూర్ చౌరస్తాలో కీ.శే.కందుకూరి అంజన్న, కీ.శే.కందుకూరి రాజన్నల జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు గ్రామప్రజల సౌకర్యార్థం నిర్మించిన నూతన బస్ షెల్టర్‌ను ఆదిలాబాద్ ఎంపీ నగేష్ ప్రారంభించారు. ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ప్రజల సౌకర్యార్థం బస్‌షెల్టర్ నిర్మించిన కందుకూరి కుటుంబసభ్యులు రమేష్, ప్రవీణ్‌లను, అందరు కుటుంబసభ్యులను ఎంపీ నగేష్ అభినందించారు. అనంతరం ఎంపీ నగేష్ ని గ్రామస్థులు సన్మానించారు. కార్యక్రమంలో రాథోడ్‌రి తేష్, కందుకూరి విజయ్, సాడిగి రాజేశ్వర్‌లున్నారు.

పంటలపై అడవి పందుల దాడి



ధ్వంసమైన పంట

భీంపూర్ , అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): వర్షాకాల సీజన్ ఖరీఫ్‌కాలం నుంచి పంటలను కంటికి రెప్పలా కాపాడుకున్నప్పటికీ ఏపుగా పెరిగిన పంటలు చేతికి వచ్చే సమయంలో అడవి పందుల దాడి మొదలయింది. పత్తి, కంది, సోయా, మొక్కజొన్న పంటలపై విపరీతంగా అడవి పందులు చొరబడి పంటలను ధ్వంసం చేస్తున్నాయి. కంటికి రెప్పలా కాపాడుకున్న పంటలు చేతికి వచ్చే సమయంలో అడవి పందుల దాడుల వల్ల పంటలు పూర్తిగా ధ్వంసం అయిపోతున్నాయి. పొలాల్లోకి వెళ్లి పంటను చూసి రైతాంగం కన్నీటీపర్యంతం అవుతున్నారు. చేతికి వచ్చిన పంట కళ్లెదుటే ధ్వంసం అవుతుండడంతో దిక్కుతోచని స్థితిలో రైతాంగం కొట్టుమిట్టాడుతున్నారు. అడవి పందుల నివారణకు ఎన్ని ప్రయత్నాలు చేసినా పంటను మాత్రం కాపాడుకోలేకపోతున్నారు. మండలంలోని పిప్పల్‌కోటి, నిపాని, తాంసి (కే), గొల్లగడ్, భీంపూర్, దన్నోరా, వాడూర్, అంతర్గంలతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు అడవి పందుల నివారణ చర్యలు చేపట్టాలని మండల రైతులు కోరుతున్నారు.

● నష్ట పరిహారం అందేలా చూడాలి



నాకున్న నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగుచేస్తున్నా. పంట చేతికి వచ్చే సమయానికి అడవీ పందులు పంటను ధ్వంసం చేశాయి. అధికారులు నష్ట పోయిన పంటను పరిశీలించి నష్ట పరిహారం అందించాలి.

- రెండ్ల జనార్ధన్, రైతు పిప్పల్‌కోటి

● టపాకాయలకు రూ.30 వేలు..



వ్యవసాయం చేద్దామంటే కష్టం అయితుంది. నేను మొత్తం 20 ఎకరాలు పత్తిపంట సాగు చేస్తున్న రోజు చేన్‌లలో అడవి పందులు పంటలను ధ్వంసం చేస్తున్నాయి. వాటిని పారదోలడానికి టపాకాయలు పేల్చు తున్నాం. ఇప్పటి వరకు టపాకాయల కోసం 30 వేల వరకు ఖర్చుచేశాను. ప్రభుత్వం రైతులకు సోలార్ ఫెన్సింగ్ రాయితీపై ఇస్తే బాగుంటది.

- పెంట రాజు, యువ రైతు, పిప్పల్‌కోటి

ఒకే ఒక ఉపాధ్యాయుడు...

39 మంది విద్యార్థులకు 1 టీచర్



పాఠాలు బోధిస్తున్న ఒకే ఒక్క ఉపాధ్యాయుడు



ఉపాధ్యాయులు లేకపోవడంతో ఖాళీగా కూర్చున్న విద్యార్థులు

భీంపూర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుబ్డి యూపీఎస్‌లో విద్యార్థుల సంఖ్య 39 ఉండగా కేవలం ఈ పాఠశాలలో 1 నుంచి 7వ తరగతులకు ఒకే ఒక్క ఉపాధ్యాయుడు ఉండటంతో బోధన చేయలేకపోతున్నారు. ఈ విషయం విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులకు చెప్పుకున్నా ఫలితం లేకపోయింది. పిల్లలకు విద్యనందించడానికి ఉన్నత అధికారులు తక్షణం ఈ పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. పిల్లల భవిష్యత్తు కాపాడాలని కోరుతున్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

● తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చైర్మన్ కొట్టే శేఖర్



మాట్లాడుతున్న ఫోరమ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చైర్మన్

భైంసా, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హమీలన్నింటినీ రేవంత్ రెడ్డి సర్కార్ కాలయాపనకు తావులేకుండా అమలు పరచాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చైర్మెన్ కొట్టే శేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం భైంసాలోని గురుకృపా ఓకేషనల్ కళాశాలల జరిగిన ఫోరమ్ జిల్లా స్థాయిలో సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జాప్యపు విధానాలకు తావులేకుండా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి కమిటీని ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులను అందివ్వాలన్నారు. ఇదే క్రమంలో సాంస్కృతిక సారథిలో 1000 ఉద్యోగాలు కల్పించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో 10 శాతం వాటా ఉద్యమకారులకు, ఉద్యమ కళాకారులకు కేటాయించి అమర వీరుల కుటుంబాలన్నింటిని ఆదుకోవాలన్నారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు, కళాకారుల కోసం కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, వృద్ధ కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యమకారులను తెలంగాణ రాష్ట్ర సాధకులుగా గుర్తించి ప్రత్యేక గౌరవం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందులో ఫోరమ్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు డా.ముష్కం రామకృష్ణ గౌడ్, ముథోల్ నియోజక వర్గ కన్వీనర్ బోస్లే పండిత్‌రావ్ పాటిల్, జిల్లా ప్రతినిధులు చాకేటి లస్మన్న, లోకేశ్వరం, కుంటాల మండలాల ప్రతినిధులు అంజనేయులు, దిగంబర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

లీడర్‌గా కాదు సేవకుడిగా పని చేస్తా

: ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 27 (ఆంధ్రజ్యోతి) : తనను గెలిపిస్తే లీడర్‌గా కాకుండా సేవకుడిగా పనిచేస్తానని కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావ్ అన్నారు. ఆదిలాబాద్‌కు వచ్చిన ఆయన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం, టీచర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. కరోన సమయంలో టీచర్లకు రూ2 వేలు, 25 కిలోల బియ్యం ఇప్పించి కష్టకాలంలో అండగా నిలబడిన్నట్లు గుర్తు చేశారు. సర్వీసులో ఉండి దూర విద్యలో డీఎడ్ చేసేలా వెసులుబాటు కల్పించి ఎంతో మందికి తాజా డీఎస్సీలో టీచర్ ఉద్యోగాలు వచ్చాయని పేర్కొన్నారు. సమా వేశంలో ట్రెస్మా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పవన్‌రావ్, డిగ్రీ కళాశాల యాజమాన్య సంఘం అధ్యక్షులు ప్రభా కర్ రెడ్డి, వకులభరణం ఆదినాథ్, దేవేందర్ పటాస్కర్, పురు షోత్తం రెడ్డి, అతీక్ ఉర్ రహ్మాన్, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాల ఏర్పాటు అభినందనీయం

● ముథోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

ముథోల్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో హిందూవాహిని ముక్తాపూర్ శాఖ ఆధ్వర్యంలో భరత మాత విగ్రహా లను ఏర్పాటు చేయడం అభినందనీయమని ముథోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. ఆదివారం హిందూవాహిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద, భగత్‌సింగ్, అన్న బాహు సాటే విగ్రహాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ముందుగా భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి అన్న బాహుసాటే, స్వామి వివేకానంద చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ముథోల్ ప్రధాన రహదారి వెంబడి హిందూవాహిని సభ్యులతో బైక్‌పై ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో హిందూవాహిని, వీడీసీ సభ్యులు, నాయకులు రోళ్ల రమేష్, కోరి పోతన్న, సుదర్శన్, దేవోజి భూమేష్, పోత్తన్న యాదవ్, శ్రీనివాస్, నర్సాగౌడ్, నారాయణ, సంతోష్, టి. రమేష్, జీవన్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలపై నోటీసులు

నార్నూర్, అక్టోబరు27 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ చట్టాలకు వ్యతిరేకంగా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు అని ప్రభుత్వ అధికారులకు అంటున్నారు. మండల కేంద్ర గ్రామ పంచాయతీలో సామాన్య గిరిజనేతర ప్రజలు నివాసం ఇండ్ల స్థలాల నిర్మాణాలు చేపడుతుంటే గ్రామ పంచాయతీ కార్యదర్శి బిల్ కలెక్టర్ ఇతర అధికారులు నిర్మాణ స్థలం పై వెళ్లి వెంటనే పనులు ఆపాలని నోటీసులు ఇస్తున్నారు. వెంటనే ప్రభుత్వం సమస్య పరిష్కారం చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

మాకు న్యాయం చేయాలి

● గుంజ చిన్నయ్య జిల్లా అధ్యక్షులు వడ్డెర సంఘం ఆదిలాబాద్

మేము మా తాతా ముత్తాతలు వంద సంవత్సరాలకు పైగా ఇక్కడే నివాసం ఉన్నాం. మేము ఈ ప్రాంత వాసులుగా అన్ని వర్గాల ప్రజలతో కలిసి మెలిసి ఉంటున్నాం. నివాసం ఉన్న ప్రాంత గిరిజన ప్రాంతం చట్టాలను మేము గౌరవిస్తున్నాం. ప్రభుత్వం గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తూ మా లాంటి పేదవారికి కూడా ఇక్కడ హక్కులు కల్పించాలని ప్రాంత ఆదివాసీ సోదరులకు ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నర్సాపూర్(జి), అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1983-1984 పదో తరగతి బ్యాచ్, అదే విధంగా 2001-2002 పదో తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన గురు వులను సన్మానించారు. ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి పాఠశాలలో గడిపిన రోజులను గుర్తుచేసుకున్నారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గురువులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



ఒక్కచోట చేరిన పూర్వ విద్యార్థులు

బాసర అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్

బాసర, అక్టోబర్, 27 : (ఆంధ్రజ్యోతి) : బాసర సరస్వతి అమ్మవారిని ఆదివారం తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు, పండితులు ఘన స్వాగతం పలికా రు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు వేద మంత్రోశ్చరణాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

● అమ్మవారి సన్నిధిలో చిన్నారుల కళా ప్రదర్శన

బాసర సరస్వతి అమ్మవారి సన్నిధిలో ఆది వారం నృత్యప్రదర్శన భక్తులను అలరింప జేసిం ది. వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశా రు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన కళాకారులు నృత్య ప్రద ర్శన ఇచ్చారు. చిన్నారుల కూచిపూడి, భారత నాట్యం అందరిని ఆకట్టు కుంది. సకల కళలకు ఆదిదేవత అయిన సర స్వతి అమ్మవారి ఆల యంలో ప్రదర్శన ఇవ్వ డం మరిచిపోలేని అను భూతి అని నిర్వాహకు లు అన్నారు. అనంతరం కళాకారులకు జ్ఞాపికను అందజేసి ఆలయ ఈవో విజయరామరావు, ఏఈవో సుదర్శన్ గౌడ్ సత్క రించారు.



పూజలు నిర్వహిస్తున్న తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్

ఆశయం ఘనం.. ఆచరణే శూన్యం!

(3వ పేజీ తరువాయి)

రంగులు సైతం వేయలేదు. మూత్రశాలలు, మరుగుదొడ్లు పూర్తికాక పోవడంతో బాలికలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇది ఒక ఉట్నూర్ పాఠశాల ఉదాహరణ మాత్రమే. మిగతా పాఠశాలలో కూడా పనులు అర్ధాంతరంగా ఉండడంతో విద్యార్థుల చదువులకు కష్టమవుతోంది. ఆదిలాబాద్ జిల్లాకు రూ.100 కోట్లు మంజూరు కాగా కేవలం ఇప్పటి వరకు రూ.23కోట్లు మాత్రమే విడుదలయ్యాయి. ఉట్నూర్ మండలానికి రూ.ఐదు కోట్ల 83 లక్షలు రావాల్సి ఉండగా కేవలం రూ.మూడుకోట్ల 56 లక్షలు మాత్రమే రావడంతో కాంట్రాక్టర్లు పనులు ముందుకు తీసుకెళ్లడం లేదు.

నిధులు రాక నిరసిస్తున్న కాంట్రాక్టర్లు...

మనఊరు మనబడి పథకం ద్వారా పాఠశాలల భవనాల నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు ప్రభుత్వం నుంచి జరిగిన నిధులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన పనులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా నిధులు సరిగ్గా రాక పోవడంతో తాము అప్పులు చేసి చేసిన పనులకు బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్నామని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. జిల్లాకు 100 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం కేవలం ఇప్పటి వరకు 24 కోట్లు కూడా సరిగ్గా విడుదల చేయలేదని తెలుస్తుంది. చాలా పాఠశాలల్లో మరుగుదొడ్ల పనులు పూర్తికాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు సైతం పూర్తి అయిన పాఠశాలలకు గ్రీన్ బోర్డులు, డ్యూయల్ డెస్కులు, ఫర్నిచర్ సరఫరా చేయాల్సి ఉన్న చేయలేదని తెలుస్తుంది.

ట్రస్ట్‌సేవలు అభినందనీయం

ఆదిలాబాద్‌రూరల్, అక్టోబర్ 27 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్‌లోని రిమ్స్‌లో గల సత్యసాయి ట్రస్ట్ 14 సంవత్సరాలుగా రోగి సహాయకులకు నిత్యా అన్నదానం చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. భవిష్యత్తులో ట్రస్ట్‌కు తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఆదివారం బీజేపీ సీనియర్ నేత ప్రఫుల్‌వజే తన పుట్టిన రోజు సందర్భంగా సత్యసాయి నిత్యాన్నదాన ట్రస్ట్‌లో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని రోగి సహాయకులకు అన్నం వడ్డించారు. కార్యక్రమంలో సత్యసాయి ట్రస్ట్ సభ్యులు నర్సింగ్‌రావ్, విలాస్, గంగారం, ప్రవీణ్‌కుమార్, బండారి దేవన్న, ప్రఫూల్ కుటుంబ సభ్యులు నివేధిత వఝే పాల్గొన్నారు.

మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

తలమడుగు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు పరచాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు మాజీ రైతుబంధు జిల్లా డైరెక్టర్ కాటిపెల్లి సునీతారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో ప్రతి మహిళకు రూ.2,500 ఇస్తా మన్నారు. అదే విధంగా కళ్యాణ్ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి మాసం బంగారం కూడా ఇవ్వడం లేదన్నారు. ముఖ్యంగా మహిళా సంఘాలకు వడ్డీ లేకుండా పది లక్షల రూపాయలను ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు.

విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

భైంసా, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ కొలువులు సాధించిన నూతన ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ విధుల నిర్వహణలతో అంకితభావంతో నడుచుకుంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అరె మరాఠా సంక్షేమ సంఘం భైంసా డివిజన్ అధ్యక్షులు సిందే హనుమంత్‌రావ్, ప్రధాన కార్యదర్శి బోస్లే గంగాధర్, గౌరవ అధ్యక్షులు సర్వాడే వసంత్‌రావ్‌లు సూచించారు. ఆదివారం పట్టణంలోని బృందావన్ గార్డెన్స్‌లో అరె మరాఠా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఉద్యోగాలు సాధించిన, పదోన్నతులు పొందిన, వివిధ పరీక్షల్లో ర్యాంకులు, సీట్లు సాధించిన అరె మరాఠాలకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు.

మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య

భైంసా రూరల్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చింతల్‌బోరి గ్రామానికి చెందిన సోనారి గంగాధర్(42) అనే వ్యక్తి నాలుగు ఏళ్ల నుంచి అప్పు చేసి, పేకాట ఆడుతూ, మద్యానికి బానిసయ్యాడు. తరచూ ఇంట్లో గొడవలు జరుగుతుండడంతో శనివారం మధ్యాహ్నం ప్రాంతంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో జీవితం మీద విరక్తి చెంది ఇంట్లో సెల్పుపై అడ్డంగా ఉన్న ఒక కర్రకు చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు భైంసా రూరల్ ఏఎస్సై మారుతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు.

ఎస్ఆర్ఎఫ్ పోస్టుకు ఇంటర్వ్యూ

ముథోల్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లోని వ్యవసాయ పరిశోధన స్థానంలో తాత్కాలిక సీనియర్ రీసెర్చ్‌ఫెలో (ఎస్ఆర్ఎఫ్) పోస్టుకు ఈ నెల 29న ఇంటర్వ్యూ ఉన్నట్లు ప్రధాన శాస్త్రవేత్త డా.నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్‌తో హాజరు కాగలరని కోరారు. ఎంఎస్‌సీ అగ్రికల్చర్, హార్టికల్చర్, స్పెషలైజేషన్, జీపీబీఆర్ సీడ్‌టెక్నాలజీ, అగ్రోనమీ, ఎంటమాలజీ ఏదైనా విద్యార్హత కలిగి ఉండాలన్నారు. ఎంపికైన అభ్యర్థి 5 నెలలు (నవంబర్, 2024 నుంచి మార్చి, 2025)కు పనిచేయడం జరుగుతుందన్నారు.

మహిళ ఆత్మహత్య

భైంసా రూరల్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దేగాం గ్రామానికి చెందిన బొగ్గుల సునీత(35)కు పక్కింటి వారితో మూడునెలల నుంచి గొడవలు జరుగుతున్నాయి. శనివారం మరోసారి గొడవ జరగడంతో ఆమె మనస్తాపం చెంది ఊరి చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకోవడానికి వెళ్తుండగా భర్త బొగ్గుల పోతన్న అడ్డుకొని సముదాయించాడు. కాగా అర్ధరాత్రి ఒంటి గంట ప్రాంతంలో తన భర్త పడుకున్న తర్వాత పక్క రూమ్‌లోకి వెళ్లి నైలాన్ తాడుతో తన ఇంటికి ఉన్న ఇనుప రాడ్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గల్లీలో అందరిముందు తమ పరువు తీసినందుకు భార్య జీవితం మీద విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుందని ఆమె భర్తఆరోపించాడు. ఆయన ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ తీగలను తెంపిన కోతులు

● నిలిచిపోయిన విద్యుత్ సరఫరా

బోథ్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సోనాల గ్రామంలో ఆదివారం రాత్రి 8 గంటలప్రాంతంలో కోతుల మంది విద్యుత్ స్తంభాలపైన ఉన్న తీగలను తెంపి వేయడంతో విద్యుత్ సరఫరా అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు అక్కడికి చేరుకుని విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వం : డీటీఎఫ్

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు విస్మరించిందని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేంద్ర చారి ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మంత్రివర్గ సమావేశంలో పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలకు గాను ఒక్కటి మాత్రమే విడుదల చేయడం శోచనీయమన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో..!

● ఏజెన్సీలో రవాణా సౌకర్యానికి నోచుకోని గిరిజన గ్రామాలు ● ఐదేళ్లకు ఒకసారి ఎన్నికల సమయంలో నాయకుల వాగ్దానాలు ● ఎన్నికలు ముగిశాక అటువైపుగా చూడని ప్రజాప్రతినిధులు ● నిత్యావసర సరుకులు నెత్తిన మోసుకెళ్లాల్సిందే.. ● 108, 102 వాహనాలు గ్రామాలకు చేరుకోలేని పరిస్థితి ● ఏళ్లు గడుస్తున్నా.. ఆదివాసీలకు తప్పని తిప్పలు

ఆంధ్రజ్యోతి పరిశీలన



● దేద్రా గ్రామం వద్ద బురదలో ఇరుక్కుపోయిన ఆటోను బయటకు తీస్తున్న గ్రామస్థులు(ఫైల్)

బజార్‌హత్నూర్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం పరిధిలోని ఎన్నో గిరిజన గ్రామాలకు నేటికీ.. రవాణా సౌకర్యం లేకపోవడంతో అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉన్నాయి. స్వాతంత్ర్యానికి పూర్వం గ్రామాలు ఏర్పడినప్పటికీ.. ఆ గ్రామాలు అధికారులకు నేటి వరకు కనిపించకపోవడమే ఆ గ్రామస్థుల పాలిట శాపంగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మండల కేంద్రానికి రాలవాలంటే కనీసం మూడు నుంచి ఐదు కిలోమీటర్లు కాలినడకన చందునాయక్ తండా గ్రామం వద్దకు వచ్చి అక్కడి నుంచి ప్రైవేటు వాహణంలో ప్రయాణించాల్సిందే. మండలంలోని మాన్యాపూర్, దేద్రా, గిరిజాయి, ఉమర్దా, కోసాయి ఉమర్దా, రాజులగూడా, రతన్‌గూడా, కొత్తపల్లి, చిన్నుమియా తండాతో పాటు తదితర గ్రామస్థుల దుస్థితి ఇలా ఉంది.



● మాన్యాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గం

● గ్రామానికి చేరుకోవాలంటే వాగులు దాటాల్సిందే..

కొత్తపల్లి, గిరిజాయితో పాటు మాన్యాపూర్ గ్రామాలకు వెళ్లాలంటే గ్రామస్థులు మధ్యలో వచ్చే వాగులు, వంకలు దాటాల్సిందేనని స్థానిక గ్రామస్థులు వాపోతున్నారు. వారసంతాకు వచ్చిన గ్రామస్థులు మండలకేంద్రానికి వచ్చి వారసంతలో వారానికి సరిపడా సరుకులు, ఇంట్లోకి కావాల్సిన నిత్యావసర సరుకులు తీసుకుని చందునాయక్ తండా వరకు ప్రైవైటు వాహనాలలో వచ్చి అక్కడి నుంచి గ్రామాలకు ఎటువంటి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో సరుకులను నెత్తి మీద పెట్టుకుని మధ్యలో వచ్చే వాగులు దాటుతూ కాలినడకనే గ్రామాలకు చేరుకోవాల్సిన దుస్థితి వారిది. వానాకాలంలో మూడు నెలల వరకు కనీసం గ్రామం దాటి బయటకు రాలేని పరిస్థితి మాదని, వరదలకు వాగులు పొంగిన సమయంలో వరద ఉధృతి తగ్గే వరకు అక్కడే ఉండి తగ్గిన తరువాత గాని గ్రామాలకు చేరుకోలేని పరిస్థితి వారిది.

● ఇంటికో ద్విచక్ర వాహనం ఉండాల్సిందే..

మండలం పరిధిలోని మాన్యాపూర్ గ్రామం మండలకేంద్రానికి దాదాపుగా 15 నుంచి 20 కిలోమీటర్ల దూరం ఉంటుంది. చందునాయక్ తండా గ్రామం నుంచి సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో ఎటువంటి ప్రైవేటు వాహనాలు కూడా అందుబాటులో ఉండకపోవడంతో అక్కడి నుంచి మాన్యాపూర్ గ్రామం వరకు దాదాపు 10 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లాల్సి వచ్చేది. దీనిని అధిగమించి ఆ గ్రామస్థులు ప్రతీ ఇంటా పాత ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేసి నిత్యావసరాలలో భాగంగా రవాణా సాధనంగా ఉపయోగించుకుంటున్నామని గ్రామస్థులు తెలిపారు. అత్యవసర సమయంలో ద్విచక్ర వాహనం గ్రామంలోని అన్ని కుటుంబాలలో ఉండడంతో కాలినడకన వెళ్లే పిరిస్థితి దూరమైనప్పటికీ.. వాహనంలో ఉపయోగించే పెట్రోలు పేద కుటుంబాలపై భారంగా ఉంటోందని గ్రామస్థులు తెలిపారు. గ్రామం నుంచి దేద్రా గ్రామం వరకు కాలిబాట తప్ప ఎటువంటి రోడ్డులేకపోవడంతో గ్రామస్థులందరూ కలిసి తాత్కాలిక రోడ్డును ఏర్పాటు చేసుకున్నప్పటికీ.. వానాకాలం మార్గం మధ్యలోని వాగు వద్ద పూర్తిగా ధ్వంసమవుతుందని తెలిపారు. ఇప్పటికైనా ఇటు అధికారులు, అటు ప్రజా ప్రతినిధులు ఈ విషయమై దృష్టి సారించి గిరిజన గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించాలని స్థానిక ఆదివాసీ గిరిజనులు కోరుతున్నారు.



● గిరిజాయి గ్రామానికి నిత్యావసర సరుకులను నెత్తిమీద మోసుకెళ్తున్న గ్రామస్థులు

చందునాయక్ తండా వద్ద వాగుపై వంతెనలు నిర్మించాలి

: జంగు, గిరిజనుడు, గిర్జాయి గ్రామం

చందునాయక్ తండా గ్రామం వద్ద గల వాగుపై వంతెన నిర్మించి గిరిజాయి గ్రామానికి రోడ్డు సౌక్యం కల్పించాలి. ప్రస్తుతం మా గ్రామస్థులంతదరూ వాగులోంచి కాలినడకనే వాగు దాటి గిరిజాయి గ్రామానికి చేరుకోవాల్సిన పరిస్థితి మా గ్రామస్థులది. ఎన్నో ఏళ్ళుగ రోడ్డుకోసం ఎదురు చూస్తున్నప్పటికి మా గ్రామానికి రోడ్డును నిర్మించేందుకు ఏ ప్రభుత్వం ముందుకు రాలేదు. కనీసం ఇప్పటికైనా ఈ ప్రభుత్వంలో మాకు రోడ్డు, వాగులపై వంతెనలు నిర్మించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలి.

మా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించరూ..!

: దొలారే అర్జున్, మాజీ ఉప సర్పంచ్, మాన్యాపూర్

మా గ్రామం ఏర్పడినప్పటి నుంచి.. నేటి వరకు మా గ్రామానికి ఎటువంటి రవాణా సౌకర్యం కాని, వాహణ సౌకర్యం రెండూ లేకుండానే మా గ్రామస్థులు జీవిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం మహిళలకోసం ఉచితంగా ఆర్టీసి బస్సులలో ప్రయాణం కల్పించింది కాని మా గ్రామస్థులకు ఎటువంటి ఉచిత ప్రయాణం అందడం లేదు. కారణం గ్రామానికి ఎటువంటి రోడ్డు సౌకర్యం లేకపోవడమే. కావునా ఇప్పటికైనా మా గ్రామం వరకు బిటి రోడ్డును నిర్మించే విదంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలి.

ఫొటో న్యూస్





● ఇచ్చోడలో బైక్ అద్దంలో అందాన్ని చూసుకుంటూ రెక్కలు విప్పుకుని నృత్యం చేస్తున్న పిచ్చుకలు

అబ్బా.. ఎంత అందంగా ఉన్నానో!

ఇచ్చోడ, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): అందాన్ని చూపి మురిసిపోవడం అమ్మాయిలకే అలవాటు అనుకోకండి.. ఈ విషయంలో మేమూ తీసిపోమంటున్నాయి ఈ పిచ్చుకలు. ద్విచక్రవాహనం అద్దం కనిపిస్తే చాలు పిచ్చుకలు దాని ముందు చేరి గంటల తరబడి గడిపేస్తున్నాయి. అవే ఈ చిత్రాలు.. మండల కేంద్రంలో రోడ్డు పక్కన ఆగిన ఓ ద్విచ క్రవాహనం అద్దం దగ్గర రెండు పిచ్చుకలు రెక్కలు విప్పుకుని మరీ నృత్యాలు చేస్తుండగా ఆదివారం 'ఆంధ్రజ్యోతి' కెమెరా క్లిక్ మనిపించిందిలా..!!

కలగా మిగిలిన జైనథ్ మినీ స్టేడియం

● శిలాఫలకానికి పరిమితమైన పనులు ● ఏళ్లు గడుస్తున్నా.. నిర్మాణానికి నోచుకోని క్రీడా మైదానం ● అసాంఘిక కార్యకలాపాలకు నిలయం!! ● పట్టించుకోని అధికారులు, నాయకులు

జైనథ్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న ప్రబుత్వం గ్రామణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జిల్లాతో పాటు జైనథ్ మండలంలోని అన్ని గ్రామాలలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. దీంతో పాటు ఆదిలాబాద్ జిల్లాలోని అతిపెద్ద మండలమైన మండల కేంద్రమైన జైనథ్‌లో మిని స్టేడియం నిర్మించాలని 2006 సంవత్సరంలో ప్రతి పాదనలు రూపొందించారు. 2008 సంవత్సరంలో స్టేడియం నిర్మాణానికి నాయకులు అధికారులు సైతం ప్రారంభోత్సవం నిర్వహించారు. ఇది కాగితాలకే పరిమితం కాగా 2023వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం మిని స్టేడియం నిర్మాణం స్పాట్ రాష్ట్ర సంస్థ ద్వారా రూ.3.60కోట్లను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. జైనథ్‌లో మినిస్టేడియం నిర్మాణానికి స్థల సేకరణలో భాగంగా జైనథ్ గ్రామ సమీపంలోని 285 సర్వే నెంబర్‌లో స్టేడియంకు స్థలాన్ని ఎంపిక చేసి పనులను సైతం అదికారులు, నాయకులు ప్రారంభోత్సవం నిర్వహించారు. ప్రభుత్వాలు పాలకులు మారిన జైనథ్ మిని స్టేడియం నిర్మాణ పనులు ప్రారంభంకాక పోగా ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందసంగా మారింది. ఇదిలా ఉంటే జైనథ్ మిని స్టేడియం తెలంగాణ క్రీడా ప్రాంగణంలో పిచ్చిమొక్కలకు నిలయంగా మారింది. దీంతో రాత్రివేళల్లో మిని స్టేడియంలో మద్యం సేవించే వారికి పందులు పశువులు కుక్కలకు నిలయంగా మారింది. దీంతో మండలంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించే నాథుడే కరువయ్యారు. ఇప్పటికైన అధికారులు, నాయకులు తక్షనం స్పందించి జైనథ్‌లో మిని స్టేడియం నిర్మాణం చేపట్టాలని జైనథ్ మండల క్రీడాకారులు కోరుతున్నారు.

ఆంధ్రజ్యోతి ఫోకస్



జైనథ్ మినీ స్టేడియం మైదానంలో పడి ఉన్న మద్యం సీసాలు



పిచ్చిమొక్కలు, గడ్డితో ఉన్న మినీ స్టేడియం మైదానం

నిర్మాణ బాధ్యత పంచాయతీరాజ్ శాఖకు అప్పగించాం

: వెంకటేశ్వర్లు, డీవైఎస్‌వో

జైనథ్‌లో మినీ స్టేడియం నిర్మాణం పై ఆదిలాబాద్ జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేశ్వర్లను వివరణ కోరగా స్టేడియం నిర్మించేందుకు జిల్లా పంచాయతీరాజ్‌శాఖకు అప్పగించామన్నారు. దీనికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో టెండర్లు సైతం పూర్తి అయిందని తెలిపారు. పీఆర్ శాఖ పనులను పూర్తి చేస్తే తమ శాఖ అధీనంలోకి తీసుకోవచ్చన్నారు.

కోలాహలంగా దండారీ సంబరాలు

● ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం వెయ్యి దండారీ బృందాలు ● భోగి పూజలతో ప్రారంభమై కోలాబోడి పూజలతో సమాప్తి కాలున్న అడవిబిడ్డల దండారి వేడుకలు



మత్తడిగూడలో భోగి పూజలు చేస్తున్న ఆదివాసీ గిరిజనులు



కోలాటం ఆడుతున్న దండారీ బృందం సభ్యులు



గిరిజన గ్రామాలకు చేరుకుంటున్న గుస్సాడీలు



గుస్సాడి వేషాధారణ

ఉట్నూర్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో భోగి పూజలతో ప్రారంభమై కోలాబోడి పూజలతో సమాప్తి కానున్న అడవి బిడ్డల దండారి సంబరాలు అంబరాన్ని అంటుతు న్నాయి. అడవుల్లో వెలసిన గిరిజన గ్రామాలలో అనాధిగా జీవిస్తున్న అడవిబిడ్డలు ప్రకృతిని ప్రేమించడంతో పాటు ఆరాదిస్తారు. దీపావళి వేడుకలు పురస్కరించుకుని పౌర్ణమి అనంతరం ఆదివాసీ గిరిజన గ్రామాలలో తమ పూర్వీకుల నుంచి వచ్చిన సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహా రాలను కంటికి రెప్పలా కాపాడుకుంటు భావితరాలకు అందిస్తున్నారు. ఉట్నూర్ మండలంలోని మత్తడిగూడ, సుద్దగూడ, కామాయిపేట్, లక్కా రం, దుర్గాపూర్, కల్లూరిగూడ, చింతగూడ, ఘనపూర్, లక్కెటిపేట్, సాలెవాడ, నర్సాపూర్, బీరుసాయిపేట, తాటిగూడ, మారుగూడ, కన్నాపూర్, కోలాంగూడలలో దండారి బృందాలు ఏర్పాడ్డాయి. ముందుగా గ్రామాల కూడళ్లలోని గ్రామపటేల్ ఇంటి ముందు దేవరి ఆధ్వర్యంలో గుస్సాడి పరికరాలను తెల్లనివస్త్రంపై పేర్చి భోగి పూజలు నిర్వహించిన అనంతరం దండారీ నృత్యాలను ప్రారంభించారు.

ఆటపాటలకు ప్రాధాన్యం

ఆదివాసీ గిరిజనులు గుస్సాడి దండారీ ఉత్సవాలలో ఆటపాటలకు ప్రాధాన్యం ఇస్తారు. చిన్న పిల్లల నుంచి మొదలుకొని పురుషులు మహిళ లు సైతం దింసా, కోలాటం నృత్యాలు చేస్తారు. గతంలో నాలుగైదు గ్రామాల ఆహ్వానాల మేరకు అక్కడికి వెళ్లే దండారి బృందాలు ప్రస్తుత రోజుల్లో ఒకటి రెండు గ్రామాలకి పరిమితం చేసుకుంటున్నారు. దుర్గాపూర్ దండారి బృందం సాలెవాడ గిరిజనుల ఆహ్వానం మేరకు అక్కడికి వెళ్తుంది. శుద్దగూడ గుస్సాడి బృందం నర్సాపూర్ వెళ్తుంది. గత సంవత్సరం తమ బృందాన్ని ఆహ్వానించిన గ్రామానికి ఈ సంవత్సరం అక్కడి గిరిజనులను ఆహ్వానించడం సంప్రదాయంగా కొనసాగుతోంది. గతంలో నడిచి వెళ్లే దండారి బృందాలు ప్రస్తుతం లారీలు, వ్యాన్లు, ట్రాక్టర్లలో చేరుకుంటున్నారు. గ్రామ పొలిమేరకు వెళ్లగానే వాయిద్యాలుమోగించడం ద్వారా తమ గ్రామానికి దండారి బృందం వచ్చిందని తెలుసుకుని ఆ గ్రామస్థులు తమ గ్రామంలోని దండాలు బృందంతో కలిసి ఎదురు వచ్చి ఆహ్వానించుకుంటారు. ఆహ్వానం మేరకు వచ్చిన గ్రామం దండారి బృందం సభ్యులతో కలిసి ఆయా గ్రామంలోని దండారి బృందంతో కలిసి దండారి నృత్యాలు చేస్తారు. ఇలా దీపావళి పండుగ అయిపోయే వరకు ఆయా గిరిజన గ్రామాలలో దండారి సంబరాలు కొనసాగుతుంటాయి.

బృందాలకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు

ఉమ్మడి ఆదిలాబాద్‌లో ఉన్న గిరిజన గ్రామాలలో ప్రభుత్వ ప్రోత్సాహకాలు ప్రారంభమయిన నాటి నుంచి సుమారు వెయ్యి బృందాలు ఏర్పడినట్లు తెలుస్తుంది. దండారీ ఉత్సవాలు నిర్వహిస్తున్న ప్రతీ బృందానికి ప్రభుత్వం రూ.10వేలు ఇస్తూరావడంతో గిరిజనులు మరింత ఆనందంగా దండారి ఉత్సవాలు సాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుల ఆధ్వర్యంలో ఈసారి ప్రతీ బృందానికి రూ.15వేలు ఇస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2 కోట్లు ఐటీడీఏ అధికారులకు విడుదల చేసిందని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు పురకబాపురావు తెలిపారు.

గుస్సాడీ నృత్యాలతో హోరెత్తిన వడ్‌గాం

ఇంద్రవెల్లి, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్‌గాం గ్రామంలో ఆదివారం ఆదివాసీ గిరిజన గుస్సాడీ దండారీ ఉత్సవాల్లో ఆట, పాటలతో హోరెత్తింది. ముందుగా గ్రామ పటేల్ ఆత్రం లక్ష్మణ్ ఇంటి ముందు ఏత్మాసార్ పేన్ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివాసీ గిరిజనుల అనుబంధాలు, అప్యాయతలకు ప్రతిరూపంగా నిలిచే దండారీ ఉత్సవాల్లో భాగంగా ఆదివాసీ గిరిజన గూడెల్లో గుస్సాడీ దండారి బృందాలు పక్కనే ఉన్న మరో గ్రామానికి వెళ్లి ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఈ ఏడు సిరికొండ మండలంలోని కోసుగూడకు చెందిన గుస్సాడీ దండారీ బృందం వడ్‌గాం గ్రామానికి అతిథులుగా వచ్చారు. గుస్సాడీ దండారీ బృందం విందు వినోదాలు, నృత్యాలతో రోజంతా గడిపారు. ఈ కార్యక్రమంలో కోసుగూడ గ్రామ పటేల్, కుమ్ర యాదవ్‌రావు, గ్రామపెద్దలు మెస్రం చిన్ను పటేల్, కినక తులసీరామ్, మెస్రం లక్ష్మణ్‌రావు, తదితరులు ఉన్నారు.



వడ్‌గామ్‌లో నృత్యాలు చేస్తున్న గుస్సాడీ దండారీ బృందాలు

బీజేపీ ఆధ్వర్యంలో జోరుగా ఎమ్మెల్సీ ఓటరు సభ్యత్వాల నమోదు

భైంసా, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) పట్టణ పరిధిలోని పలు వార్డుల్లో ఆదివారం బీజేపీ సభ్యత్వాల నమోదు, ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదును జోరుగా చేపట్టింది. పార్టీ భైంసా పట్టణ కమిటీ అధ్యక్షులు ఎనుపోతుల మల్లేశ్వర్, మున్సిపల్ కౌన్సిలర్ గౌతం పింగ్లే, ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కో కన్వీనర్ బండారి దిలీప్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కో-కన్వీనర్ కాసర్లో ప్రవీణ్, పార్టీ ప్రతినిధులు నవీనిత్‌రావు పాటిల్, భోజన్నల ఆధ్వర్యంలో ఆయా వార్డులలో నమోదు ప్రక్రియను చేపట్టారు.

వామ్మో.. చిరుత



- పశువులపై దాడి చేస్తున్న చిరుత పులి
- భయాందోళనలో రైతులు
- డ్రోన్ కెమెరాలతో గాలింపు చర్యలు చేపట్టిన అటవీ శాఖ అధికారులు

సారంగాపూర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : గత వారం రోజుల నుంచి సహ్యాద్రి కొండల్లో పులులు సంచరిస్తూ రెండు పశువులపై దాడి చేసి గాయపర్చడంతో పాటు రెండు మేకలను హతమార్చాయి. దీంతో అక్కడి ప్రాంత రైతులు, ప్రజలు వామ్మో పులి అని భయాందోళనకు గురవుతున్నారు. ఆరుబయటకు వెళ్లాలంటేనే భయాందోళనకు గురవు తున్నారు. సహ్యాద్రి కొండల్లో చిరుత పులులు సం చరించడంతో సహ్యాద్రి చుట్టు పక్కల ఉన్నటు వంటి రవీంద్రనగర్ తండా, కర్బి, అడెల్లి తండా ప్రజలు ఆరుబయటకు వెళ్లాంటే గుంపులు గుంపులుగా వెళ్లి తమ పనులను ముగి ంచుకొని సాయంత్రం 5 గంటల లోపే ఇంటికి చేరుకుంటున్నారు. దీంతో పాటు రైతులు పంట పొలాల్లోకి వెళుతున్నప్పుడు అరుపులు, శబ్దాలు చేసుకుంటూ పంట పొలాల్లోకి వెళ్లి వస్తున్నట్లు తండా రైతులు పేర్కొంటున్నారు. ఈ పులుల సంచారంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుం దోనని, ఏ ప్రమాదం జరగకముందే అటవీశాఖ అధి కారులు చిరుత పులుల భారీ నుంచి కాపాడాలని వేడుకుంటున్నారు.

డ్రోన్ కెమెరాలతో గాలింపు చర్యలు

గత మూడు రోజుల క్రితం సహ్యాద్రి కొండల్లో పులులు సంచరిస్తూ మేకలపై దాడి చేసి మేకలను హతమార్చినట్లు మేకల కాపరి తెలిపాడు. చుట్టు పక్కల ఉన్నటువంటి ప్రజలకు సమాచారం చేర్చడంతో తండాల ప్రజలు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడం వల్ల ఇప్పచెలమే, సిరిపెల్లి, అడెల్లి పోచమ్మ ఆలయ పరిసరాల్లో అటవీ శాఖ అధికారులు మహ్మద్ నజీర్ ఖాన్, రషీద్ నేతృత్వంలో డ్రోన్ కెమెరాలతో గాలింపు చర్యలు చేపట్టారు. గత రెండు రోజుల నుంచి డ్రోన్ కెమెరాలతో గాలింపు చర్యలు చేపట్టినా ఎలాంటి ఆనవాళ్లు కనిపించలేదు. తండా వాసులకు అవగాహన కల్పించిన అటవీ శాఖ అధికారులు పంట పొలాల్లోకి ఒంటరిగా రైతులు వెళ్లవద్దని చిరుతను పట్టుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అటవీ జంతువులకు ఎలాంటి హాని తలపెట్టవద్దని డీఎఫ్‌వో నాగిబాబుతో పాటు సంబంధిత అధికారులు తండా వాసులకు అవగాహన కల్పించారు. అటవీ జంతువుల బారి నుంచి ఎలా తప్పించు కోవాలో గిరిజన తండాల్లో అవగాహన కల్పించారు. డ్రోన్ కెమెరాల సహాయంతో చిరుతను పట్టుకుంటామని, తండాల ప్రజలందరూ ధైర్యంగా ఉండాలని ధైర్యాన్ని కల్పించారు.

అడెల్లి ఆలయానికి వచ్చిపోయే భక్తులు జాగ్రత్తగా ఉండాలి

గత మూడు రోజుల క్రితం చిరుత రెండు పశువులపై దాడి చేయడంతో పాటు మేకలను హతమార్చిన సహ్యాద్రి కొండలు అడెల్లి ఆలయానికి చేరువలోనే ఉంది. దీంతో అడెల్లి పోచమ్మ ఆలయ పరిసర ప్రాంతాల్లోనే ఉండడం వల్ల భక్తులు చెట్ల వద్ద వన భోజనాలు చేస్తారు. కాబట్టి చెట్ల వద్దకు చిరుత వచ్చే అవకాశాలున్నందున భక్తులు అప్రమత్తంగా ఉండడానికి జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడి ప్రజలు పేర్కొంటున్నారు.



చిరుత దాడిలో గాయపడ్డ ఎద్దు



గిరిజనులకు అవగాహన కల్పిస్తున్న అటవీ శాఖ అధికారులు (ఫైల్)

మార్కెట్ కమిటీ చైర్మెన్‌కు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ ఘన సన్మానం



ఏఎంసీ చైర్మెన్ ఆనంద్‌రావ్ పాటిల్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

భైంసా, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ఇక్కడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా నియమితులై బాధ్యతలు చేపట్టిన సిందే ఆనంద్‌రావ్ పాటిల్‌కు ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ ఘనంగా సన్మానించారు. ఆదివారం సిరాల ప్రాజెక్టు పునర్ నిర్మాణపు పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెలుతున్న సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ భైంసాలోని తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆనంద్‌రావ్ పాటిల్‌ను సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు, యార్డులలో వసతుల కల్పన, సౌకర్యాల మెరుగుదలకు ప్రణాళికబద్ధమైన చర్యలు చేపట్టాలని, ఇందుకు తనవంతుగా అవసరమైన సహాయ, సహకారాలు ఎమ్మెల్యే పవార్ రామారావ్ పాటిల్ ఏఎంసీ చైర్మెన్ ఆనంద్‌రావ్ పాటిల్‌కు సూచించారు. ఇందుకు స్పందించిన మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆనంద్‌రావ్ పాటిల్ మాట్లాడుతూ అందరి సహకారంతో మార్కెట్‌ను మార్గదర్శకంగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని వెల్లడించారు.

సిరాల ప్రాజెక్టుకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

భైంసా రూరల్: మండలంలోని సిరాల ప్రాజెక్టుకు ఎమ్మెల్యే రామారావు పటేల్ ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నెలల్లో సిరాల ప్రాజెక్టు వర్షాలతో తెగి పోయింది. ఆ సమయంలో అక్కడున్న రైతులు అనేక కష్టాలతో బాధపడ్డారు. రైతులు నీరు లేక రెండు పంటలు నష్టపోయారని ఎమ్మెల్యే వెంటనే ప్రభుత్వాన్ని కోరి పునర్నిర్మాణ పథకంలో రూ. 8 కోట్లతో సిరాల ప్రాజెక్టు పనులు చేపట్టారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ రైతుల కష్టాలను తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారు.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలి



సమావేశంలో పాల్గొన్న సంఘాల నాయకులు

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన చర్చావేదికలో ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌జీవోల సంఘం అధ్యక్షుడు వెల్మల ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2019లో తీసుకొచ్చిన ఈబీఎస్ రిజర్వేషన్లు సక్రమంగా లేవని ఆరోపించారు. 90శాతం జనాభా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రిజర్వేషన్ల లో న్యాయం జరగడం లేదన్నారు. 7 శాతం జనాభా లేని ఓబీసీలకు ఆర్థిక వెనుకబాటు సాకుగా చూపి 10 శాతం రిజర్వేషన్లను అమలు చేయడం సమంజసం కాదన్నారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దర్శనం దేవేందర్, జుట్టు గజేందర్, జే.లక్ష్మణ్, కే.మురళి, శంకర్, రమణ గౌడ్, బొడ్డు లక్ష్మణ్, మహేంద్రాచారి, తదితరులు పాల్గొన్నారు.

బాణాసంచా దుకాణాలకు అనుమతులు తప్పనిసరి: ఎస్పీ జానకీ షర్మిల



నిర్మల్ కల్చరల్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా ఏర్పాటు చేయబోయే బాణాసంచా దుకాణాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. ఆదివారం ఆమె ఓ ప్రకటన విడుదల చేస్తూ దీపావళి నిర్వహణకు భద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రజలందరూ దీపావళిని సంతోషంగా జరుపుకోవాలన్నదే తమ అభిప్రాయమన్నారు. అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసి ప్రేలుడు పదార్థాలు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'పోటీ పరీక్షలకు స్టడీ మెటీరియల్ సమకూరుస్తా'



అర్జుమన్‌అలీని సన్మానిస్తున్న ఉర్దూ టీచర్లు

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): జిల్లా గ్రంథాలయంలో నిరుద్యోగ యువతి యువకులకు పోటీ పరీక్షలకు అవసరమయ్యే అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచుతానని చైర్మన్ అర్జుమన్ అలీ అన్నారు. ఆదివారం ఆయనను నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఉర్దూ టీచర్లు ఘనంగా సన్మానించారు. రాబోయే రజుల్లో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తామని అర్జుమన్ తెలిపారు. అన్సార్ అహ్మద్, ఖలీల్ అహ్మద్, అబ్దుల్ ముబీన్, షైక్ నబి, రఫీ, రిజ్వాన్ పాల్గొన్నారు.